క్లుప్తంగా

ఆట వస్తువులు పంపిణీ

కోటబొమ్మాళి: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం పరిధిలోని 70 అంగన్‌వాడీ కేంద్రాలకు వివిధ సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. మండల పరిషత్ నిధులతో కొనుగోలు చేసిన ప్లేయింగ్ కిట్లు, ప్రభుత్వం మంజూరు చేసిన బరువు తూకం మిషన్లను, కార్యకర్తలకు కొత్త చీరలను ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ వీటిని అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, ఈవోపీఆర్డీ బి.రామారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సత్యప్రియ, పద్మలత పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు అక్కవరం విద్యార్థినులు

టెక్కలి: అక్కవరం ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు కె.పద్మ శనివారం తెలిపారు. కబడ్డీలో డి.శ్రావణి, నెట్‌బాల్‌లో కె.అమృత, వై.షర్మిల ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులను పీఈటీ ఎస్.సీలయ్య, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

తక్షణ సాయం అందజేత

సంతబొమ్మాళి: నౌపడ గ్రామానికి చెందిన మహంతి సరోజని ఇటీవల మృతి చెందారు. ఈమె వైఎస్సార్ బీమా పాలసీదారు. దీంతో సరోజని కుటుంబానికి తక్షణ సాయంగా రూ.పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని నామినీగా ఉన్న ఆమె కుమారుడు శంకరరావుకు.. సర్పంచ్ పిలక బందాదేవి శనివారం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవి, యు.ఉమాపతి, సచివాలయ సిబ్బంది న్నారు.

అంగన్‌వాడీలకు యూనిఫాం అందజేత

కాశీబుగ్గ: కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిని అంగన్‌వాడీ కార్యకర్తలకు వేయింగ్ మిషన్లు, యూనిఫాంలను శనివారం అందజేశారు. కాశీబుగ్గ మూడురోడ్ల కూడలివద్ద ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో టెక్కలిపట్నం సెక్టారు సూపర్‌వైజర్ చెరుకుపల్లి దానమ్మ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు రెండేసి యూనిఫాం దుస్తులు, ఒక్కో కేంద్రానికి ఒక్కో బరువును కొలిచే నూతన వేయింగ్ మిషన్‌లను అందించారు. కార్యక్రమంలో మాకన్నపల్లి సునీత, మామిడిపల్లి తులసమ్మ, బందావు నిర్మల, సరస్వతి, కుమారి, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.


హక్కులపై వయోవృద్ధులు అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న తేజా చక్రవర్తి మల్ల

టెక్కలి: విశ్రాంతి ఉద్యోగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం పొందుపరిచిన చట్టాలు, హక్కులపై వారంతా అవగాహన కలిగి ఉండాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజా చక్రవర్తి మల్ల అన్నారు. టెక్కలి విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ స్థాయిలో ఉద్యోగ విరమణ చేసిన వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. వారి రక్షణ కోసం చట్టాలు ఉన్నాయని వెల్లడించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, న్యాయవాదులు డి.రాజేశ్వరరావు, పి.సాయిరాజు, పి.ఆనందరావు, బి.శ్రీనివాస్, ఎం.గాయత్రి, ఎస్సై ఎల్.రామకృష్ణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆర్.రామచంద్రరావు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

నందిగాం: వరుసగా ఐదో ఏట వాహనమిత్ర పథకం అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామ దేవళభద్ర సచివాలయ పరిధిలోని ఆటో డ్రైవర్లు తెలిపారు. శనివారం స్థానిక సచివాయం వద్ద వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు చింతాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు.

అంతర్జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి

వజ్రపుకొత్తూరు: గ్రామీణ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు అన్నారు. గోవిందపురం ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. పాఠశాల హెచ్‌ఎం కె.హరిబాబు, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.నాగరాజు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



కోటబొమ్మాళి: మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్



సంతబొమ్మాళి: మందులను అందజేస్తున్న రాఘవరావు



టెక్కలి: లింగాలవలసలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సరోజనమ్మ, మాజీ ఎంపీపీ రాఘవరావు



కవిటి: మహిళలకు సంపూర్ణ పోషణ కిట్లను అందజేస్తున్న చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

- జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభంలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కవిటి: ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కవిటి-1 సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలకు సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, యూత్ కన్వీనర్ ఎన్ని అశోక్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, ఏఎంసీవైస్ చైర్మన్ వై.నీలయ్య, పీఏసీఎస్ చైర్మన్ దేవరాజ్ సాహు, సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరెడ్డి, నర్తు నరేంద్రయాదవ్, పి.లక్ష్మణరావు, పి.నీలాచలం, పి.శేఖర్,బి.రమణ పాల్గొన్నారు.

అందరి ఆరోగ్యమే సీఎం జగన్ ధ్యేయం: ఎమ్మెల్సీ దువ్వాడ

కోటబొమ్మాళి: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. దంత గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లుగా వేల కోట్ల రూపాయలను వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటి వద్దకే వైద్యులు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో మహోద్యమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, వెలమ, కాళింగ కార్పొరేషన్ల డైరెక్టర్లు దుంగ శిమ్మన్న, ఎస్.హేమసుందరరాజు, జిల్లా రైతు సమాఖ్య సభ్యుడు కవిటి రామరాజు, సర్పంచ్‌లు గొండు చాందిని, పిట్ట శ్రీనివాసరావు, సుంకరి జనార్దన, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, ప్రత్యేకాధికారి మంద లోకనాథం, కొత్తపల్లి పీహెచ్‌సీ వైద్యుడు పి.గోపీక్రిష్ణ, ఎంఎల్‌వో తారకేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజలకు శ్రీరామరక్ష

సంతబొమ్మాళి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సంపతిరావు రాఘవరావు, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు అన్నారు. ఉమ్మిలాడ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కారక్రమంలో తహసీల్దార్ చలమయ్య, ఎంపీడీవో ప్రేమలీల, ఈవోపీఆర్డీ గోపాలరావు, దువ్వాడ హైందవి పాల్గొన్నారు.

పల్లె ముంగిటకే స్పెషలిస్టు వైద్యులు

టెక్కలి: గ్రామీణ ప్రాంత వాసుల ఆరోగ్యానికి మరింత భద్రత కల్పించే విధంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పల్లె ముంగిటకే స్పెషలిస్టు వైద్యులు వస్తున్నారని ఎంపీపీ అట్ల సరోజనమ్మ అన్నారు. లింగాలవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని గ్రామాలకు చెందిన వారంతా వచ్చి వైద్య పరీక్షలను చేయించుకున్నారు. మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయి, ఎంపీటీసీ సభ్యురాలు జి.శ్రీలత, డాక్టర్ దువ్వాడ హైందవి మోహన్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్ పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే లక్ష్యం

మందస: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వం లక్ష్యమని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. గిరిజన పంచాయతీ చీపి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజల ముంగిటకే వస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ సవర లక్ష్మీప్రియ, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, జిల్లా కార్యదర్శి దల్లి జానకీరావురెడ్డి, సచివాలయాల కన్వీనర్ చింతాడ గణపతి, క్లస్టర్ ఇన్‌చార్జి నాగేశ్వర బృందావన్, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, తహసీల్దార్ బడే పాపారావు, ఈవోపీఆర్డీ కె.జయప్రకాశ్, బుడంబోకాలనీ, సిరిపురం పీహెచ్‌సీ వైద్యాధికారులు పూర్ణచంద్ర, పృధ్వీరాజ్, జెమ్స్ డాక్టర్లు కావ్యశ్రీ, హేమంతసాయివెంకటాచలం, ఎంపీటీసీ సభ్యులు సవర కాంచన, సీర లోకనాథం పాల్గొన్నారు.

248 మందికి వైద్య పరీక్షలు

కంచిలి: మఠంసరియాపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అంపురం గ్రామ సచివాలయం ఆవరణలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 242 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఇందులో ఒకరిని శ్రీకాకుళం కిమ్స్ ఆస్పత్రికి యూరోలజీ డిపార్ట్‌మెంట్‌కు రిఫర్ చేశారు. 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 36 మందికి వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా ఉచితంగా కళ్లద్దాలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. శిబిరాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి ప్రారంభించారు. మఠం సరియాపల్లి, కంచిలి పీహెచ్‌సీ వైద్యులు బి.ఎస్.వి.సాయిహర్షిత, రాజేష్, బి.శ్రీనివాసరావు, ఎం.యుగంధర్, ఎం.ప్రతిభ, రత్నాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ:సాయిరాజ్

సోంపేట: ప్రజారోగ్యమే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. సోంపేట సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రక్త పరీక్షలు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. ఎంపీడీవో బి.వెంటకరమణ, ఎంపీపీ నిమ్మన దాస్, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉప సర్పంచ్ మల్లా వెంకటరమణ, శిలగాన భాస్కరరావు, కొంచాడ నెహ్రూ, వైద్యులు ఎస్.సౌజన్య, శ్రీవందిత, భాస్కరరావు, నవీన్ పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు

వజ్రపుకొత్తూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రతిఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు అన్నారు. బాతుపురంలో స్థానిక సర్పంచ్ బత్తిని శృజన అధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా 271 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, సచివాలయ కోఆర్డినేటర్ వడ్డి కరుణాకర్, పార్టీ నాయకులు బత్తిని లక్ష్మీనారాయణ, తామాడ సరస్వతి, పార్వతీశం, జోగి అప్పారావు, ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఈవోపీఆర్డీ తిరుమలరావు ఉన్నారు.

అల్లుకోలలో..

పలాస: అల్లుకోల గ్రామంలో జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. అధికమంది శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వయంగా రోగులను మంత్రి పరీక్షించారు. రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టరు సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.



మందస: చీపిలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఈదుపురంలో..

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రారంభించారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ పాల్గొన్నారు.

సూదికొండలో..

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వవార్డు సూదికొండ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు వార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి ఆధ్వర్యంలో వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్‌ఎం శ్రావణి, సిబ్బంది పార్వతి, రాణిలు వైద్య సేవలు అందించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు శిష్టు గోపి, నాయకులు బగాది సింహాచలం, మార్పు చిన్నా, సీపాన లోకేష్, వలంటీర్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.



కంచిలి: వైద్యసేవలను పరీక్షిస్తున్న దేవదాస్‌రెడ్డి, ఇప్పిలి లోలాక్షి



సోంపేట: రక్త పరీక్ష చేయించుకుంటున్న సాయిరాజ్



వజ్రపుకొత్తూరు రూరల్:పేర్లు నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో గర్భిణీని పరీక్షిస్తున్న డాక్టర్ నీలిమ



కాశీబుగ్గ: రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

పలాస: అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. అల్లుకోల గ్రామంలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను శనివారం ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ దువ్వాడ వామాక్షి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. నియోజకవర్గాన్ని 60 ఏళ్ల పాలించిన గౌతు కుటుంబం హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. 60 నెలల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఈ విషయాన్ని చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. సభకు హాజరైన సావుకారి పుష్ప అనే మహిళను సభలోనే మంత్రి పలకరించి వారి కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రికి ఆమె సమాధానం చెబుతూ తనకు అత్త ఉందని, ఆమెకు వృద్ధాప్య పింఛను వస్తుందన్నారు. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని వారంతా ప్రభుత్వ బడిలోనే చదువుతున్నారని చెప్పారు. తనకు అమ్మఒడి వచ్చిందన్నారు. తన భర్త ఆటో డ్రైవరుగా ఉన్నాడని, ఇటీవలనే ఆయనకు రూ.10 వేలు డబ్బులు వచ్చాయన్నారు. ఆమె మాటలను విన్న మంత్రి ఇదే మన సంక్షేమ ప్రభుత్వమన్నారు. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయితేనే మహిళలకు అమ్మఒడి వస్తోందన్నారు. కేవలం సంక్షేమ ఫలాలు మాత్రమే కాకుండా ఈ ఒక్క గ్రామానికే తాము ఎన్నో అభివృద్ధి పనులు చేశామని వివరించారు. గౌతు కుటుంబం, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ గ్రామానికి ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. చంద్రబాబు దొరికిన దొంగని, అందుకే రాజమండ్రి జైలులో ఉన్నారన్నారు. ఆయన కొడుకు తప్పించుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఇటువంటి వాళ్లకు అండగా ఉన్నటువంటి గౌతు కుటుంబం ఈ గ్రామానికి, మన నియోజకవర్గానికి ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. మన గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలంటే మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవాలన్నారు. ఎంపీపీ ఉంగ ప్రవీణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, ఉంగ సాయిక్రిష్ణ, వైస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు, మండల సచివాలయ కన్వీనరు దువ్వాడ రవి, కొర్ల సంతు, జి.మోహనరావు, మచ్చ ధనరాజు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, గొర్లె వేణు, చింతాడ మాధవరావు, తలగాన శ్రీరాములు, ఎంపీడీవో రమేష్‌నాయుడు, పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు ఉన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



సంక్షేమాన్ని వివరిస్తున్న నాయకులు

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న పారదర్శక పాలనతో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు అన్నారు. లింగాలవలస గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో చేకూరిన సంక్షేమాన్ని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి మోహన్, ఎంపీటీసీ సభ్యురాలు గురుబెల్లి శ్రీలత, నాయకులు జి.కమలాకర్, ఆర్.శ్రీరామ్మూర్తి, టి.రమేష్, ఆర్.లక్ష్మీనారాయణ, ఆర్.శ్రీనివాస్, డి.ఆదినారాయణ పాల్గొన్నారు.

జ్వరంతో మహిళ మృతి

టెక్కలి రూరల్: స్థానిక కోదండరామ వీధికి చెందిన గుర్రాల మీన (44) శుక్రవారం జ్వరంతో మృతిచెందారు. కొద్ది రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న ఈమె స్థానికంగా వైద్యం తీసుకుంది. శుక్రవారం ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు అమెను టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ విజయ
- బట్టిగళ్లూరులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

సోంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమఫలాలు సక్రమంగా అందుతున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సాయిరాజ్ అన్నారు. ఉప్పలాం పంచాయతీ బట్టిగళ్లూరు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించి చేకూరిన లబ్ధిని తెలియజేశారు. నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, పైల దేవదాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, సర్పంచ్‌లు బట్టి మాధవరావు, శిలగాన భాస్కరరావు, ఎస్.హరీష్, నాయకులు బైపల్లి రామారావు, వినోద్‌కుమార్ పండా, సూరాడ పాపారావు, పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ విజయ, సమన్వయకర్త సాయిరాజ్

ఎంఎంఎస్ అధ్యక్షురాలుగా ఉషారాణి

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా జల్లు ఉషారాణిని ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మండల వెలుగు కార్యాలయంలో ఏపీఎం కె.జాంభవతి అధ్యక్షతన ఎన్నికను శనివారం నిర్వహించారు. ఉపాధ్యక్షురాలుగా పీత తులసమ్మ, కోశాధికారిగా బంగారి యోగీశ్వరి, కార్యదర్శిగా ఉప్పాడ ఝాన్సీరాణి, జాయింగ్ సెక్రయిటరీగా సింగారి జగదీశ్వరి నియమితులయ్యారు. ఆ శాఖ డివిజన్ మేనేజర్ కె.రాము నూతన కార్యవర్గంతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో వెలుగు సీసీ ఇప్పిలి ధనలక్ష్మి, ఉషారాణి, మంగమ్మ, హైమావతి, ప్రమీల దేవి పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గం

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం

ఇచ్ఛాపురం రూరల్: చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యం సాధ్యమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. రూరల్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఈదుపురంలో ఏర్పాటు చేసిన పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, కార్పొరేషన్ చైర్మన్లు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, లోకేశ్వరరావురెడ్డి, సీడీపీవో పురాణం నాగరాణి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష-ప్రజలకు శ్రీరామరక్ష

- జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కంచిలి: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్షణని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. అంపురం గ్రామంలో మఠంసరియాపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చేపట్టిన శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె శనివారం సందర్శించి పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడారు. సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఆంధ్రప్రదేశ్ పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే చేరుస్తోందన్నారు. ఆరోగ్య భద్రతకు జగనన్న ఎప్పటి నుంచో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 21వేల మందికి పైగా సుశిక్షితులైన ఏఎన్‌ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లతో కూడిన భారీ యంత్రాంగాన్ని సిద్ధం చేసిందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ సభ్యుడు నర్తు రామారావు, సీడాప్ కార్పొరేషన్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు తదితరులున్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

సంక్షిప్తంగా...

క్రీడలపై ఆసక్తి కలిగించాలి

టెక్కలి: ప్రభుత్వ పాఠశాలల్లో చదవుతున్న విద్యార్థుల్లో క్రీడలపై మరింత మక్కువ కలిగించే విధంగా శిక్షణ ఇవ్వాలని టెక్కలి ఉప విద్యా శాఖాధికారి జి.పగడాలమ్మ సూచించారు. శనివారం టెక్కలిలో నియోజకవర్గ స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులతో స్పోర్ట్స్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.

హరిపురంలో కాఫీ విత్ క్లాప్ మిత్ర

మందస: హరిపురంలో శనివారం కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం నిర్వహించారు. డీపీఆర్ సీఆర్పీ పేడాడ ఆనందరావు, ఎంఆర్సీ ఎంసీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కంచిలిలో..

కంచిలి: కంచిలిలో ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన 'కాఫీ విత్ క్లాప్ మిత్ర' కార్యక్రమాన్ని చేపట్టారు. క్లాప్ మిత్రలకు సన్మానించారు.

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

నందిగాం: ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రూపొందించారని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అధ్యక్షతన ఎంపీడీఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం - హెల్త్ క్యాంపుల నిర్వాహణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ వైవీ పద్మావతి, వైద్యులు అనిత, అంజలి పాల్గొన్నారు.

నర్తు నియామకంపై హర్షం

కవిటి: శాసనమండలిలో పిటీషన్ కమిటీ సభ్యుడుగా ఎమ్మెల్సీ నర్తు రామారావును నియమించడం హర్షణీయమని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్‌లు అన్నారు. శనివారం కవిటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు.

క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి

ఇచ్ఛాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల మనిషి అని వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ అన్నారు. పట్టణంలోని క్రిస్టియన్ మైనారిటీసెల్ కార్యాలయంలో నాలుగు మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు.

వైద్యానికి ఆర్థిక సాయం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన మణికంఠ మహిళా సంఘం సభ్యురాలు సింహాదాటి భవానీ కుమారుడు కల్యాణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. రోటరీనగర్ మార్కండేయ మహిళా సమాఖ్య ఆర్పీ వమరవల్లి హేమలత కృషితో మహిళలంతా ముందుకు వచ్చి రూ.47 వేలు, 75 కేజీల బియ్యం సేకరించారు. వీటిని బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సనపల సింహాచలం పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం

ఇచ్ఛాపురం: ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆరణలో మున్సిపల్ సచివాలయాల జేఏసీ కన్వీనర్ సాలిన ఫిల్లీరావు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్షించారు.

మహిళా ఆరోగ్యంపై సదస్సు

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా ఆరోగ్యంపై సదస్సు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఇచ్ఛాపురం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొంతమందికి సాంకేతిక సమస్యవల్ల నిలిచిపోతుండగా అటువంటి సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై కొంతమంది సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆటువంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు కోరారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి పాల్గొన్నారు.